క్లుప్తంగా

7 నుంచి సోషల్ ఆడిట్ గ్రామసభలు

దామెర: ఈ నెల 7, 10 తేదీల్లో జాతీయ ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎం. వెంకటేశ్వర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7న ముస్త్యాలపల్లి, దుర్గంపేట్, తక్కళ్లపహాడ్, దామెర, పసరగొండ, సీతారాంపూర్, పులుకుర్తి గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 10న సింగరాజుపల్లి, ల్యాదెల్ల, ఊరుగొండ, వెంకటాపూర్, కోగిల్వాయి, దమ్మన్నపేట్, ఒగ్లాపూర్‌లోని ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామసభలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా ఈ నెల 11న ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు బహిరంగ విచారణ ఉంటుందన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మకూరు: మండలంలోని నీరుకుళ్ల జెడ్పీ హైస్కూల్‌లో 1989 పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పటి గురువులు సదానందం, సతీష్‌ను సన్మానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, మంగ రాజన్న, జల్లారపు రామస్వామి, పోతరాజు రాజు, పావుశెట్టి సంతోష్, వెంకటస్వామి, దేవేందర్, రాజేశ్వర్ రావు, శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఐనవోలు: టీఎస్ యూటీఎఫ్ హనుమకొండ జిల్లా శాఖ రూపొందించిన వాల్‌పోస్టర్లు, స్టిక్కర్ క్యాలెండర్‌లను బుధవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ రమేష్, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు శ్రీహర్షుడు, మాధవి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సీఎస్‌ఆర్ మల్లిక్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ లింగారావు, రవీందర్, బ్రహ్మాచారి, పద్మలత, విజయ్‌భాస్కర్ రెడ్డి, పరమేశ్వర్, టీఎస్ యూటీఎఫ్ బాధ్యులు పాల్గొన్నారు.

గౌడసంఘానికి విరాళం

ఆత్మకూరు: మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో వనమైసమ్మ ఆలయ నిర్మాణం కొరకు గౌడ సంఘానికి బుధవారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు వేముల నవీన్ రూ.41వేలు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కక్కెర్ల రాధిక, సాంబయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరం

శాయంపేట: మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో బుధవారం వాసవి ఐకేఆర్ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మామిడి పృథ్వీ మాట్లాడుతూ వాసవి ఐకేర్ వాళ్లు మా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు చేయడం సంతోషంగా ఉందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలోని సుమారు 300మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు పృథ్వీ తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది అనిత, విష్ణు, వినయ్, పాఠశాల డైరెక్టర్ మామిడి అనురాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ట్యాపింగ్‌పై విచారణ చేయాలి

పరకాల: బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ మొబైల్ ఫోన్ ట్యాపింగ్ చేయటానికి కారణాలను తెలంగాణ ప్రభుత్వం వెల్లడించాలని బీఎస్పీ పరకాల నియోజకవర్గ అధ్యక్షుడు ఎల్తూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ మొబైల్ ఫోను ట్యాపింగ్‌పై చర్యలను కోరుతూ పరకాల ఆర్డీఓ రామునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు పాలకుల వైఫల్యంపై ప్రజలను చైతన్యపర్చడాన్ని జీర్ణించుకోలేకనే చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారని శ్రీనివాస్ ఆరోపించారు.

తహసీల్దార్‌ను కలిసిన రేషన్‌డీలర్ల కమిటీ

ఆత్మకూరు: రేషన్‌డీలర్ల సంఘం జిల్లా కమిటీలో నూతనంగా నియమితులైన జిల్లా ప్రచార కార్యదర్శి వంగర వాణి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు బూర సునిత బుధవారం తహసీల్దార్ సురేష్ కుమార్‌ను కలిశారు. వీరిని తహసీల్దార్ అభినందించారు. కార్యక్రమంలో డీలర్లు రాజమౌళి, ఇమాన్యుయల్, రాజు, కర్ణాకర్ పాల్గొన్నారు.

పరామర్శ

ఎల్కతుర్తి: మండలంలోని చింతలపల్లి, దామెర గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బస్సారపు చిరంజీవి, రామంచ యాదయ్య, సాతూరి ఆరోగ్యం(దామెర) కుటుంబ సభ్యులను జెడ్పీచైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్ బుధవారం పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సర్పంచ్‌లు చల్లా రవీందర్ రెడ్డి, కుడితాటి అనితరాజు, ఎంపీటీసీలు బొంకూరి రజిత, రజినివెంకన్న, నాయకులు గోడిశాల సమ్మయ్యగౌడ్, సాతూరి చంద్రమౌళి, రవిందర్‌రెడ్డి, శంకర్, సుధాకర్, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన బోధన




పరకాల: కృత్యమేళాను తిలకిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



వేలేరు: ప్రదర్శనను తిలకిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ



ఐనవోలులో..

పరకాల: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా అందుతుందని పరకాల ఎంపీపీ టి.స్వర్ణలత అన్నారు. బుధవారం పరకాల జెడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో మండల స్థాయి కృత్యమేళా(ఎఫ్‌ఎల్‌ఎన్) నిర్వహించారు. నోడల్ అధికారిణి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎంపీపీ టి.స్వర్ణలతతో పాటు పరకాల మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమిషనర్ టి.శేషాంజన్‌స్వామి హాజరైయ్యారు. ఉపాధ్యాయులు కృత్యమేళాలో ప్రదర్శించిన పరికరాలను పరిశీలించారు. అందులోని 10 ఉత్తమ కృత్యాలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి స్వర్ణలత మాట్లాడుతూ కృత్యమేళాల వలన పిల్లలకు కఠినమైన విషయాలు, సులభంగా అర్థమవుతాయన్నారు. ఈ మేళా విజయవంతంగా నిర్వహించినందుకు ప్రధానోపాధ్యాయురాలు మాధవిని, ఉపాధ్యాయులను అభినందించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, అడప రాము, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ నాగవల్లి నాగలక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐనవోలు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన బోధన అభ్యసన సామగ్రి(టీఎల్‌ఎం) మేళా అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ వెంకటేశ్వర్ రావులు హాజరై దీప ప్రజ్వలన చేసి మేళాను ప్రారంభించారు. ఉపాధ్యాయులు తయారు చేసిన తెలుగు, ఇంగ్లీష్, గణితం, ఈవీఎస్ బోధన ఉపకరణాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు బొమ్మలతో చెప్పే పాఠాలు త్వరగా అర్థమవుతాయన్నారు. 22 అంశాలకు సంబంధించి ఉత్తమ బోధన అభ్యసన సామగ్రిని జిల్లా స్థాయి మేళాకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్లు రమేష్, రామకృష్ణ, శ్రీహర్షుడు, మాధవి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, లింగారావు, బ్రహ్మాచారి, మనోహర్, స్వప్న, వేణుగోపాల స్వామి, అశోక్ వర్ధన్ రెడ్డి, జయేందర్‌రెడ్డి, నరేందర్, రాజ్‌కుమార్ ఉన్నారు.

వేలేరులో..

ధర్మసాగర్(వేలేరు): వేలేరు మండల విద్యావనరుల కేంద్రంలో మండల స్థాయి తొలిమెట్టు ఎగ్జిబిట్ల ప్రదర్శనను ఎఫ్‌ఎల్‌ఎన్ మండల నోడల్ అధికారి మహేష్ నాయక్ అధ్యక్షతన బుధవారం ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి, ఎంపీడీఓ జవహర్‌రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగకుమారి, నవీన్ కుమార్ ప్రారంభించారు. మండలంలోని ఉపాధ్యాయులు ప్రదర్శించిన ఎగ్జిబిట్లు వాటి ఉపయోగాలను ఆసక్తిగా విన్నారు. విద్యార్థులలో విద్యాభ్యాసన సామర్థ్యాల పెంపుదలకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని వారు అభినందించారు. ముగింపు సమావేశంలో మహేష్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపుదలకు విద్యాశాఖ తొలిమెట్టు కార్యక్రమాన్ని పాఠశాలల్లో అమలు చేస్తోందని తెలిపారు. కార్యక్రమాల విజయవంతానికి ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్న సామగ్రితో బోధనాభ్యసన పరికరాలను తయారు చేసి విద్యార్థుల సామర్థ్యాల పెంపుదలకు కృషి చేస్తున్నారని అన్నారు. విజేతలైన 20 టీఎల్‌ఎంలకు ప్రశంసపత్రం ఇచ్చి వీటిని జిల్లా స్థాయికి పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆర్పీలు, సీఆర్పీలు మొగిలిచర్ల శ్రీనివాస్, సిహెచ్ రాజ్‌కుమార్, వెంకటేష్, కె రాజ్ కుమార్ పాల్గొన్నారు.

కమలాపూర్‌లో..

కమలాపూర్: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఎంఈఓ రాంకిషన్‌రాజు సూచించారు. మండలంలోని ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో నిర్వహించిన టీఎల్‌ఎం మేళాను ఎంఈఓ ప్రారంభించి మాట్లాడారు. టీఎల్‌ఎం మేళాలు ఉపాధ్యాయులు సులభ పద్ధతిలో బోధించేందుకు ఉపయోగపడుతాయని, విద్యార్థులు సైతం సులభంగా నేర్చుకుని, నేర్చుకున్నది మర్చిపోకుండా ఉండటానికి దోహదపడుతాయన్నారు. ఎల్‌ఎల్‌ఎన్ మండల నోడల్ అధికారి సంపత్ మాట్లాడుతూ మెరుగైన విద్యాబోధన కోసం బోధనోపకరణాలను వినియోగించడం ద్వారా విద్యార్థుల అభ్యసన ప్రక్రియ పూర్తిస్థాయిలో ఉంటుందన్నారు. ఈ మేళాకు వివిధ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు ఆకర్షణీయమైన బోధనాభ్యాస సామగ్రి తయారు చేసుకొని వచ్చి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్, కమలాపూర్, శనిగరం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, శివప్రసాద్, స్వరూప, ప్రధానోపాధ్యాయులు పీడబ్ల్యూసీ పవన్‌కుమార్, చంద్రం, టి.శ్రీనివాస్, రఘుపతి, ఫాతిమా, దయాకర్‌రెడ్డి, సువర్ణ, సీఆర్పీ సుభాస్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండాలి

ఆత్మకూరు: రెవెన్యూ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి, అంకితభావంతో పనిచేయాలని ఆర్డీఓ రాము అన్నారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. పెండింగ్ పనుల వివరాలు తెలుసుకున్నారు. సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ సురేష్‌కుమార్‌కు సూచించారు. నీరుకుళ్ల శివారులో పెట్రోల్ బంక్ కొరకు స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ రవిందర్ రావు, వీఆర్ఏ వంగేటి సత్యం పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

హన్మకొండ: అంధుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ జయంతిని హనుమకొండలోని జిల్లా ప్రజాపరిషత్ సమావేశం మందిరంలో ఘనంగా జరుపుకున్నారు. హనుమకొండ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వరలో జరిగిన ఈ కార్యక్రమంలో పరకాల సీడీపీఓ భాగ్యలక్ష్మి, భీమదేవరపల్లి సీడీపీఓ స్వరూప ముఖ్య అతిథులుగా పాల్గొని లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ అంధుల కోసం ప్రత్యేక లిపిని రూపొందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహానుబావుడన్నారు. ఆయన జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిల్లల సంరక్షణాధికారి సంతోష్, డి.వి.కౌన్సిలర్ పావని, జూనియర్ అసిస్టెంట్ రేవంత్ బాబు, ఎఫ్.ఆర్.ఓ రవికృష్ణ, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు అనితా రెడ్డి, సఖి కౌన్సిలర్ ప్రియాంక, అంధః ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుంట రాజు, సారంగపాణి, ఎల్.రవీందర్, జి.శ్రీను పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి

- ఎమ్మెల్యే అరూరి రమేష్



లబ్ధిదారులతో ఎమ్మెల్యే అరూరి రమేష్

ఐనవోలు: ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఓ వరంగా మారిందని ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తహసీల్దార్ బొనగోని రాజేశ్ అధ్యక్షతన 26మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 8 మంది బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే అరూరి రమేష్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నట్లు చెప్పారు. పని చేసే వారిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, ఎంపీపీ మార్నేని మధుమతి, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, జెడ్పీ కో ఆప్షన్ ఉస్మాన్‌అలీ, శంకర్‌రెడ్డి, రాజశేఖర్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

వినతిపత్రం అందజేత

మండల కేంద్రంలో జాతర వాల్‌పోస్టర్ల ఆవిష్కరణకు హాజరైన ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు శాలివాహన సంఘం నాయకులు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేతో సంఘం నాయకులు మాట్లాడుతూ 2004లో ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో గ్రామంలో సుమారు 16 ఎకరాలు కొనుగోలు చేసిందని చెప్పారు. సదరు భూమి ప్రభుత్వం పేర రిజిస్టర్ అయి ఉందని అనివార్య కారణాలతో పేదలకు స్థలాల కేటాయింపు ఆగిపోయిందన్నారు. ప్రభుత్వానికి భూమి విక్రయించిన ఇద్దరు రైతులు సుమారు రెండు ఎకరాల భూమిని కబ్జా చేసుకున్నారని ఆరోపించారు. దీనిపై తహసీల్దార్ సర్వే నివేదిక ఇవ్వడంలో జాప్యం చేస్తున్నాడని ఆరోపించారు. ఈవిషయంపై ఆరా తీసిన ఎమ్మెల్యే తహసీల్దార్‌కు ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఆక్రమణ చేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఎదుటే సమస్యను పరిష్కరించడం పై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అయితే విక్రేతలు లీగల్ నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశమయింది

బీజేపీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



మాట్లాడుతున్న బొడ్డు దయాకర్ మాదిగ

ధర్మసాగర్: బీజేపీ నాయకులు 2014లో అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని మాదిగలకు హామీ ఇచ్చారని, ఆహామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ మాదిగ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మండల ఇన్‌చార్జ్ బొడ్డు శాంతిసాగర్ అధ్యక్షతన బుధవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్ ఫలాలు మాదిగ ఉప కులాలకు అందించాలనే సంకల్పంతోనే మాదిగ దండోరా ఉద్యమం 28 ఏళ్లుగా కొనసాగుతోందన్నారు. రిజర్వేషన్లు అన్ని కులాలకు లభించాలంటే జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు వర్గీకరించాలని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు జరిగితేనే విద్యా, ఉద్యోగ రంగాల్లో మాదిగ ఉప కులాలన్నింటికి న్యాయం జరిగి అభివృద్ధి చెందుతారని అన్నారు. జనవరి 11న బెంగళూరులో జరిగే ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభకు కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఈ సదస్సులో ఎంఎస్‌పీ జిల్లా నాయకులు గంగారపు శ్రీనివాస్, పాడిషెట్టి ప్రతాప్, నక్క సుమన్, చింత శ్రీనివాస్ గౌడ్, ఎండీ చాంద్‌పాషా, గోడిశాల కుమార్ గౌడ్, పుట్ట ప్రశాంత్, వెల్దండి రమేష్, పాడిషెట్టి సురేందర్, కొట్టె కల్యాణ్, మాచర్ల బాబు, భరత్, పోలు, రాజు, కుమార్, ప్రమోద్, సుమన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నడికూడలో పోలీస్ కళాజాతా



సమావేశంలో మాట్లాడుతున్న పరకాల సీఐ

నడికూడ: మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, మూఢనమ్మకాలు, డయల్ 100 సహా పలు అంశాలపై పోలీస్ కళాజాతా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల సీఐ పుల్యాల కిషన్ పాల్గొని మాట్లాడారు. ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసు యంత్రాంగం పనిచేస్తుందన్నారు. యువకులు డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల జీవితాలను నాశనం చేసుకోవద్దని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. అత్యవసర సమయాలలో సాయం కోసం డయల్ 100, సైబర్ క్రైమ్ నంబర్ 1930 సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కమలాపూర్: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఇన్‌స్పెక్టర్ బొలిమల్ల సంజీవ్ సూచించారు. కమలాపూర్‌లోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం ఆయన సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో కాసేపు వాలీబాల్ ఆడి వారిని ఉత్తేజపరిచారు. విద్యార్థుల కోరిక మేరకు లాంగ్ జంప్ కిట్ ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నిరసన

ఆత్మకూరు: ప్రభుత్వం, చట్టాలు కల్పించిన సమాచార హక్కు చట్టాన్ని అధికారులు కాలరాస్తున్నారని కాంగ్రెస్ జిల్లా నాయకుడు పరికిరాల వాసు అన్నారు. మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు అధికారులు అందుబాటులో లేరని నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వాసు మాట్లాడుతూ టెండర్లకు సంబంధించి నీరుకుళ్ల, పెద్దాపూర్ గ్రామపంచాయతీలలో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కొరకు దరఖాస్తు చేసుకుంటే పనికిరాని కాగితాలు ఇచ్చారని అన్నారు. నీరుకుళ్ల, పెద్దాపూర్ గ్రామపంచాయతీల వద్ద కూడా నిరసన వ్యక్తం చేశామన్నారు. తమకు పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పర్వతగిరి రాజు, తనుగుల సందీప్, పాయిరాల సుగ్రీవుడు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు కేరాఫ్.. భీంపల్లి క్రాస్



ప్రమాదాలకు నిలయంగా మారిన ఉప్పల్‌లోని భీంపల్లి క్రాస్ రోడ్డు



ప్రమాదస్థలిని పరిశీలిస్తున్న సీపీ రంగనాథ్

- రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి, పలువురికి గాయాలు
- రక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారుల డిమాండ్

కమలాపూర్: మండలంలోని ఉప్పల్‌లో గల భీంపల్లి- కన్నూరు క్రాస్ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇప్పటి వరకు ఇక్కడ జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఉప్పల్‌లోని భీంపల్లి క్రాస్ రోడ్డు పేరు చెబితే చాలు మండల ప్రజలు వణికిపోతున్నారు. ప్రమాదాలకు నిలయంగా మారిన భీంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఇప్పటి వరకూ ఎలాంటి రక్షణ చర్యలను సంబంధిత అధికారులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండల ప్రజలతో పాటు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్‌బీ అధికారులు స్పందించి ప్రమాదాలకు కారణమవుతున్నా యూటర్న్ డివైడర్‌ను మార్చి స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఇప్పటికే ఇద్దరు మృతి, పలువురికి తీవ్రగాయాలు..

ఉప్పల్‌లోని భీంపల్లి, కన్నూరు క్రాస్ రోడ్డు వద్ద ఇప్పటి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. 2021 అక్టోబర్ 11న జరిగిన రోడ్డు ప్రమాదంలో కమలాపూర్ మండలంలోని దేశరాజుపల్లికి చెందిన నాగుర్ల రాజేందర్ అనే ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా మరికొందరు ప్రయాణికులకు గాయాలయ్యాయి. అలాగే 2023 జనవరి 2న జరిగిన రోడ్డు ప్రమాదంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం దుబ్యాలకు చెందిన బిక్కినేని సంపత్‌రావు (53) అక్కడికక్కడే మృతి చెందగా ఆయన భార్య విజయతో పాటు అక్కడ బస్సు కోసం వేచి ఉన్న కన్నూరుకు చెందిన సుమలతకు తీవ్రగాయాలు కాగా, తోపుడు బండిపై పండ్లు అమ్ముకుంటున్న అంజలికి స్వల్ప గాయాలైయ్యాయి. అదేవిధంగా అక్కడ జరిగిన కొన్ని రోడ్డు ప్రమాదాల్లో పలువురు గాయపడ్డారు.

కానరాని హెచ్చరిక బోర్డులు..

హుజూరాబాద్-పరకాల ప్రధానమార్గంలో ఉన్న ఉప్పల్‌లోని భీంపల్లి, కన్నూరు క్రాస్ రోడు జంక్షన్ వద్ద సంబంధిత అధికారులు ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోగా కనీసం స్పీడ్ బ్రేకర్లను కూడా ఏర్పాటు చేయలేదని గ్రామస్తులు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తే అక్కడ రోడ్డు ప్రమాదాలు జరిగేవికావంటున్నారు.

డివైడర్ మూసివేతకు చర్యలు చేపట్టిన అధికారులు

ప్రమాదాలకు నిలయంగా మారిన ఉప్పల్‌లోని భీంపల్లి, కన్నూరు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న యూటర్న్ డివైడర్‌ను మూసివేయడానికి ఆర్ అండ్‌బీ అధికారులు చర్యలు చేపట్టి బుధవారం కొలతలు వేశారు. ఉప్పల్‌లో భీంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న యూటర్న్ డివైడర్‌ను మూసివేసి అక్కడ ఇరువైపులా 50 మీటర్ల దూరంలో యూటర్న్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్‌బీ డీఈ గౌస్ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్, ఆర్ అండ్ బీ, పోలీసు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భీంపల్లి క్రాస్ రోడ్డు ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ ప్రమాదకరంగా ఉన్న యూటర్న్ డివైడర్‌ను తొలగించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి భిక్షపతి



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి భిక్షపతి

శాయంపేట: నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దకోడెపాక రెవెన్యూ శివారు పరిధిలో సర్వే నెంబర్ 632, 633 ప్రభుత్వ భూమిలో సీపీఐ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోసం నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి భిక్షపతి పాల్గొని మాట్లాడారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు కట్టించే వరకు సీపీఐ ఆధ్వర్యంలో భూపోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోటి భిక్షపతి, నాయకులు క్రాంతికుమార్, దేవయ్య, అశోక్, సుమన్, రవీందర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కళాకారులు అధికసంఖ్యలో పాల్గొనాలి

ఎల్కతుర్తి: తెలంగాణ ప్రజానాట్య మండలి కరపత్రాలను బుధవారం సీపీఐ నాయకులు మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. మడికొండలో ఈనెల 5, 6, 7 తేదీల్లో తెలంగాణ ప్రజానాట్య మండలి హనుమకొండ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టెపాక రవి పిలుపునిచ్చారు. మండల కేంద్రాల్లో ఆడిటోరియాలు నిర్మించాలని, అర్హులైన కళాకారులందరికి పెన్షన్లు, గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు, డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గడ్డం రాజనర్సు, శనిగరపు రాజ్‌కుమార్, మద్రి విజయ్, నార్లగిరి ఆనందం, నాగరాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం

భీమదేవరపల్లి: పల్లెల అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని జెడ్పీటీసీ సభ్యుడు వంగ రవి అన్నారు. మండలంలోని కొత్తపల్లి బీసీ కాలనీలో సీసీ రోడ్డు పనులకు బుధవారం జెడ్పీటీసీ రవి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పల్లెలను నిర్వీర్యం చేయగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పల్లెలను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు విశేషంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఇందులో సర్పంచ్లు పొన్నాల హేమలత, మాడ్గుల కొంరయ్య ఎంపీటీసీ సురేందర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మార్పాటి మహేందర్‌రెడ్డి, అప్పని భిక్షపతి, రమేష్ తదితరులున్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

కమలాపూర్: ఈ నెల 8, 9, 10వ తేదీల్లో హైదరాబాద్ పటాన్‌చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగనున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే హెచ్-143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్ పిలుపునిచ్చారు. కమలాపూర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన మహాసభల పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్-143 హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మస్కపురి సుధాకర్, ప్రధాన కార్యదర్శి నాయకపు సుభాష్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పోగాకుల అశోక్, రాజనారాయణ, నవీన్, అరుణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్య తీసుకోవాలి

నడికూడ: కౌకొండ ఊర చెరవును కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలని టీడీపీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నోజు శ్రీనివాస్‌చారి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కౌకొండ గ్రామ ఊర చెరువును పరిశీలించి అనంతరం మాట్లాడారు. సీఎం కేసీఆర్ దళితబంధు ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చేయాలని సంకల్పిస్తుంటే, స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు, పాలకులు గ్రామంలోని దళితలకు చెందిన 1.25 ఎకరాల భూమిలో మొరం పోసి కబ్జా చేశారని ఆరోపించారు. వారిపై అధికారులు చర్య తీసుకోవాలని డిమాండ్ అన్నారు. ఈ విషయంపై నడికూడ తహసీల్దార్ మహేందర్‌తో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే వచ్చే బుధవారం రోజు కబ్జా చేసిన చోటే దీక్ష చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర రైతు ప్రచార కార్యదర్శి, నాయకులు లక్కం ప్రకాష్, గంగబోయిన రవీందర్, రామన్న, దిలీప్, శివ, యుగేందర్, చంద్రమౌళి, కార్యకర్తలు,బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.